సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం । 20 । నవంబర్ । 2022



వంజంగి హిల్స్‌కు పర్యాటకుల తాకిడి

పాడేరు: వంజంగి హిల్స్‌కు పర్యాటకుల తాకిడి నెలకొంది. శనివారం వేకువజామున కొండ మీదకు చేరుకుని అందాలను వీక్షించారు.



ప్రభుత్వ భూముల స్వాధీనానికి రంగం సిద్ధం

కలెక్టర్ సుమిత్‌కుమార్ చర్యలు 8లో

జగనన్న క్రీడా సంబరాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి 8లో

న్యూస్‌రీల్

నెలరోజుల్లో 101 ప్రసవాలు

చింతపల్లి ఏరియా ఆస్పత్రి పర్యవేక్షణాధికారి ఆదిత్యకీర్తి



చింతపల్లిరూరల్: స్థానిక ఏరియా ఆస్పత్రిలో నెల రోజుల వ్యవధిలో 101 సాధారణ ప్రసవాలు జరిగాయని ఆస్పత్రి పర్యవేక్షణాధికారి ఆదిత్య కీర్తి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ గత నెల 26 నుంచి ఇప్పటి వరకు లెక్కించినట్టు చెప్పారు. ఇప్పటికే ప్రసూతి సేవలకు సంబంధించి ఇద్దరు ప్రసూతి వైద్యనిపుణులను ప్రభుత్వం నియమించినట్టు ఆమె వివరించారు. దీంతో గర్భిణులకు ప్రత్యేక పరీక్షలతోపాటు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని ఆమె వివరించారు. త్వరలో సిజేరియన్ శస్త్రచికిత్సకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె వివరించారు.

పీఆర్ ఇంజినీరింగ్ ఉద్యోగుల జిల్లా కార్యవర్గం



ఏపీ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగుల జిల్లా నూతన కార్యవర్గం

పాడేరు రూరల్: ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం ఉద్యోగుల నూతన జిల్లా కార్యవర్గ ఎన్నికలు శనివారం పాడేరులో నిర్వహించారు. ఎన్నికల అధికారులు సూపరింటెండెంట్ , విజిలెన్స్ కార్యనిర్వాహక ఇంజనీర్ యూవి ప్రసాద్, ఏపీపీఈఆర్‌ఈఏ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు జగదీష్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా చింతపల్లి డీఈ ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా అనంతగిరి మండల ఇంజనీరింగ్ అధికారి సమరెడ్డి మాణిక్యం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జీకే వీధి డీఈ కళ్యాణ్‌కుమార్, కోశాధికారిగా సంతోష్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పాడేరు పీఆర్ కార్యనిర్వాహక ఇంజనీర్ తమర్బ కొండయ్య పడాల్, పాడేరు, అరకు పీఆర్ఐ డీఈలు నరేన్‌కుమార్, రామం, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

క్రీడలతో రాణిస్తే మంచి భవిష్యత్తు

సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

చింతూరు: యువత క్రీడల్లో రాణించడం ద్వారా మంచి భవిష్యత్తు పొందవచ్చని సబ్ కలెక్టర్, ఐటీడీఏ పీవో ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చింతూరులో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత తమ ప్రతిభను కనబరిచేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహద పడతాయన్నారు. ఈ టోర్నమెంట్‌లో నాలుగు మండలాలకు చెందిన 80 జట్లు పాల్గొంటున్నాయని యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. సీఐ అప్పలనాయుడు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళీ, వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్, సర్పంచ్ కారం కన్నారావు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు చకచకా..

జిల్లావ్యాప్తంగా పీఎంఏవై-వైఎస్సార్ పథకంలో పక్కా గృహ నిర్మాణాలు వేగవంతమయ్యాయి. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాలుగా సహకారం అందిస్తోంది. ఇసుక సమస్య తలెత్తకుండా ఉచితం చేసింది. వాగులు, గెడ్డలు, నదీ పరివాహక ప్రాంతాల్లో సేకరించుకునేలా వెసులుబాటు కల్పించింది. ఎప్పటికప్పుడు బిల్లుల చెల్లింపునకు ప్రభుత్వం రూ.11 కోట్లు విడుదల చేసింది. దీంతో లబ్ధిదారులు నిర్మాణ పనుల్లో నిమగ్నమయ్యారు.

- లబ్ధిదారులకు ఇసుక ఉచితం
- గెడ్డలు, వాగుల్లో సేకరణకు వెసులుబాటు
- 8,700 ఇళ్లకు బిల్లుల చెల్లింపునకు రూ.11కోట్లు విడుదల
- ఎప్పటికప్పుడు లబ్ధిదారుల ఖాతాల్లో జమ
- ఉత్సాహంగా పనులు చేపట్టిన లబ్ధిదారులు



కొత్తపాలంలో నిర్మాణ దశలో కాలనీ ఇల్లు

సాక్షి,పాడేరు: పీఎంఏవై-వైఎస్సార్ పథకంలో ఇళ్ల నిర్మాణాలు హుషారుగా సాగుతున్నాయి. పాడేరు, అరకులోయ, రంపచోడవరం నియోజకవర్గాల పరిధిలోని గ్రామాల్లో ఇప్పటికే ఎమ్మెల్యేలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, చెట్టి పాల్గుణ, నాగులాపల్లి ధనలక్ష్మి, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు గత నెలలోనే ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు.



శ్లాబు దశకు చేరుకున్న ఇంటి నిర్మాణం వద్ద లబ్ధిదారుడు వంతాల జగ్గారావు

జిల్లాకు 14,852 ఇళ్లు మంజూరు..

పీఎంఏవై-వైఎస్సార్ పథకంలో జిల్లాకు 14,852 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రతి ఇంటికి రూ.1.8 లక్షల ఆర్థికసాయం ప్రభుత్వం అందిస్తోంది. గిరిజన ప్రాంతంలోని ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వం ఇసుకను ఉచితం చేసింది. పీఎంఏవై-వైఎస్సార్ ఇళ్ల నిర్మాణాలు చేపట్టే గిరిజన కుటుంబాలు తమ దగ్గరలోని కొండవాగులు, ప్రధాన గెడ్డలు, నదీ పరివాహక ప్రాంతాల్లో ఇసుకను ఉచితంగానే సేకరించుకోవచ్చు. ఇందుకు రెవెన్యూ, పోలీసుశాఖలు మినహాయింపు ఇవ్వాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలివ్వడంతో ఇళ్ల నిర్మాణాలు ఊపందుకున్నాయి.

ఎప్పటికప్పుడు బిల్లులు జమ..

పునాదుల నుంచి శ్లాబ్ దశ వరకు ఆయా ఇంటి నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు గ్రామ సచివాలయాల పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కూడా క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఆన్‌లైన్ చేస్తున్నారు. నిర్మాణాలకు సంబంధించి దశలవారీగా బిల్లుల నగదును వారి ఖాతాల్లో జమచేస్తున్నారు. ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న 8,700 ఇళ్ల నిర్మాణాలకు బిల్లులు చెల్లించేందుకు గాను ప్రభుత్వం రూ.11 కోట్లను విడుదల చేసింది.

మంజూరు వివరాలిలా..

పాడేరు సబ్‌డివిజన్ పరిధిలోని పాడేరులో 1165, జిమాడుగులలో 897, కొయ్యూరులో 1901, గూడెంకొత్తవీధిలో 2297, చింతపల్లిలో1781, అరకులోయ సబ్‌డివిజన్ పరిధిలో అరకులోయలో 165, అనంతగిరిలో 907, డుంబ్రిగుడలో 580, హుకుంపేటలో 523, ముంచంగిపుట్టులో 465, పెదబయలులో 841 మంజూరయ్యాయి. రంపచోడవరం డివిజన్ పరిధిలో గంగవరంలో 252, రంపచోడవరం 523, అడ్డతీగల 467, దేవీపట్నం 142, మారేడుమిల్లి 231, వై.రామవరం 537, రాజవొమ్మంగి 240, చింతూరు సబ్‌డివిజన్ పరిధిలోని చింతూరులో 377, కూనవరం 119, వరరామచంద్రాపురంలో 106, ఎటపాక మండలానికి 336 ఇళ్లు మంజూరయ్యాయి.

నెరవేరనున్న సొంతింటి కల

రాష్ట్ర ప్రభుత్వం పీఎంఏవై-వైఎస్సార్ పథకం**లో పక్కా గృహాన్ని మంజూరు** చేసింది.గత **నెలలో ఇంటి నిర్మాణం** ప్రారంభించాను. ఇం**జనీరింగ్ అధికారులు సాం**కేతిక సహకారంతో **ఇంటి నిర్మాణ పనులకు** ఇబ్బంది లేకుండా **పోయింది. శ్లాబు దశకు** నిర్మాణం చేరింది. **ప్రభుత్వం చెల్లిస్తున్న రూ.**1.8 లక్షలో ఇంటి **పనులు పూర్తి చేస్తున్నా.**

– వంతాల జగ్గారావు, **కొత్తపాలం,** పాడేరు మండలం

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం



జిల్లా వ్యాప్తంగా పీఎంఏవై-వైఎస్సార్ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. గిరిజనుల ఇళ్ల నిర్మాణాలను తమశాఖ అధికారులు, సాంకేతిక సిబ్బంది, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం రూ.11కోట్ల బిల్లులను ఆయా గిరిజనుల ఖాతాల్లో జమచేస్తున్నాం.

–శ్రీనివాసరావు, పీడీ, గృహనిర్మాణశాఖ



హుకుంపేట మండలం అండిభలో లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న గృహనిర్మాణశాఖ అధికారులు

జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సస్పెన్షన్

- ఎకనామిక్స్ కాంట్రాక్ట్ అధ్యాపకుడు విధుల నుంచి తొలగింపు
- అడ్డతీగల జూనియర్ కళాశాల నాడు–నేడు పనుల్లో అక్రమాలపై చర్యలు
- ఆర్జేడీ శారద

అడ్డతీగల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న నాడు–నేడు పనుల్లో అక్రమాలకు పాల్పడ్డారనే అభియోగం మేరకు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఆర్.నీరజను సస్పెన్షన్ చేస్తూ ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఎంవీ.శేషగిరిబాబు శనివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాజమహేంద్రవరం ఆర్జేడీ వి.శారద తెలిపారు. బిల్లులు, ఓచర్లు టాంపరింగ్ చేశారని ఇదే కళాశాలలో ఎకనామిక్స్ అధ్యాపకుడు (కాంట్రాక్ట్)గా పనిచేస్తున్న జేఎస్‌కే నిస్సికుమార్‌ను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని ఆమె తెలిపారు. అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నాడు–నేడు పథకంలో మంజూరైన రూ.56 లక్షలతో పనులు జరుగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలతో పనులు చేయించడంతో పాటు ఆయా పనులకు సమర్పించిన బిల్లులు, ఓచర్లు తప్పులు తడకగా ఉన్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ గుర్తించారు. దీనిపై ఆయన ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించడమే కాకుండా బిల్లులు,ఓచర్లలో తేడాలు గుర్తించామని చెప్పారు. ఈ మేరకు అందజేసిన నివేదికను పరిగణనలోకి తీసుకుని కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఆర్.నీరజని సస్పెండ్ చేశారు. ఎకనామిక్స్ అధ్యాపకుడు (కాంట్రాక్ట్) నిస్సికుమార్‌ని విధుల నుంచి తొలగిస్తూ ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ శేషగిరిబాబు ఉత్తర్వులు జారీచేశారన్నారు. కళాశాలలో జరుగుతున్న పనులను ఇంజినీరింగ్ విభాగం అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని ఆర్జేడీ తెలిపారు.

వణికిస్తున్న చలి గాలులు



పాడేరులో చలిమంట కాగుతున్న స్థానికులు

సాక్షి, పాడేరు: ఏజెన్సీలో కనిష్ట ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. పొగమంచు దట్టంగా కురుస్తోంది. సాయంత్రం నుంచి చలిగాలులు విజృంభిస్తున్నాయి. రాత్రి వేళల్లో చలిమంటలను ఆశ్రయిస్తున్నారు. చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానంలో 9.4 డిగ్రీలు, అరకులోయ కేంద్ర కాఫీబోర్డులో 10 డిగ్రీలు, పాడేరు మండలం మినుములూరు కేంద్ర కాఫీబోర్డులో 10 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు శనివారం నమోదయ్యాయి.

దళారులను నమ్మి మోసపోవద్దు

- కలెక్టర్ సుమిత్‌కుమార్, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి
- కాఫీ రైతులకు సూచన



దొడ్డిపల్లిలో కాఫీ కల్లాలను ప్రారంభిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

సాక్షి, పాడేరు: కాఫీ ఉత్పత్తులను దళారులకు విక్రయించి మోసపోవద్దని కలెక్టర్ సుమిత్‌కుమార్ సూచించారు. కాఫీ బోర్డు ఆధ్వర్యంలో మండలంలోని వంజంగి పంచాయతీ దొడ్డిపల్లి గ్రామంలో నాణ్యమైన కాఫీ ఉత్పత్తులపై శనివారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయనతోపాటు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు ఐటీడీఏ అనేక ప్రోత్సాహకాలు అందజేస్తుందని చెప్పారు. నాణ్యమైన కాఫీ ఉత్పత్తి చేస్తే మంచి ధర పొందవచ్చునన్నారు. దళారులకు కాఫీ ఉత్పత్తులను విక్రయించడం వల్ల తక్కువ ధర చెల్లించడంతో పాటు తూకంలో కూడా మోసపోవాల్సి ఉంటుందన్నారు. కాఫీ పండ్లు కిలో రూ.60లకు, చెర్రి రూ.180, పార్చుమెంట్ కిలో రూ.320కు విక్రయించాలని రైతులకు సూచించారు. గ్రామాల్లో కాఫీ రైతులకు గ్రూపులుగా ఏర్పాటు చేసి ధరలపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రైతు ఉత్పత్తులకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇస్తోందన్నారు. ఏజెన్సీలో కాఫీ, మిరియాల సాగు వల్ల గిరిరైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడిందన్నారు. కాఫీ రైతులు టార్పాలిన్లు, నిచ్చెనలు సరఫరా చేయాలని కోరుతున్నారని కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తీసుకువెళ్లారు. కాఫీ బోర్డు ఆధ్వర్యంలో పాడేరు మండలంలో 169 కల్లాలు నిర్మించినట్టు చెప్పారు. అంతకు ముందు రూ.45వేలతో నిర్మించిన కల్లాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నర్సింగరావు, కాఫీ బోర్డు డీడీ జయంతి ఘోష్, కాఫీ ఏడీ అశోక్, ఎస్ఎల్‌వో విష్ణు, విస్తరణాధికారులు రమేష్, భవాని తదితరులు పాల్గొన్నారు.

నిఘా నేత్రంలో పాడేరు

- పట్టణంలో 53 అత్యాధునిక సీసీ కెమెరాలు, మైక్ సిస్టమ్ ఏర్పాటు
- ప్రారంభించిన కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ సతీష్‌కుమార్



సీసీ టీవీ పుటేజీలను పరిశీలిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ సతీష్‌కుమార్

పాడేరు రూరల్: జిల్లా కేంద్రమైన పాడేరు పట్టణం ఇక నిఘా నేత్రంలో ఉండనుంది. పట్టణంలో నేర నియంత్రణ, నేర పరిశోధన, ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఎస్పీ సతీష్‌కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. దీనిలో భాగంగా ఏకంగా 53 అత్యాధునిక సీసీ కెమెరాలు, ప్రజలు, వాహనదారులను చైతన్య పరిచేందుకు ముఖ్యమైన కూడళ్ళలో మైక్ సిస్టం ఏర్పాటు చేశారు. స్థానిక పోలీసుస్టేషన్ నుంచి వీటిని కంట్రోల్ చేయనున్నారు. పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు.. నేరాలు, ఘోరాలు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు జరిగినే పోలీసులకు ఇట్టే తెలిసిపోతుంది. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వాహనాలపై చర్యలకు మార్గం సుగమమైంది. ట్రాఫిక్ నియంత్రణకు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి మైక్ అనౌన్స్‌మెంట్ చేయనున్నారు.

మోదకొండమ్మ ఆలయంలో..

పట్టణంలోని ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, మైక్ సిస్టంను శనివారం సాయంత్రం పాడేరు మోదకొండమ్మ తల్లి ఆలయంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ సతీష్‌కుమార్ ప్రారంభించారు. సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ఇందుకు సహకరించిన పలువురు పట్టణ వాసులను ఎస్పీ సతీష్‌కుమార్ సత్కరించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకున్న పాడేరు సీఐ సుధాకర్, ఎస్ఐలు లక్ష్మణ్, రంజిత్‌కుమార్‌లను కలెక్టర్, ఎస్పీలు అభినందించారు.

ఆనందం.. అంతలోనే విషాదం



ప్రమాదానికి ముందు ఫొటో తీసుకుంటూ..



జయంతి మృతదేహం

అనంతగిరి: అప్పటి వరకు ప్రకృతి అందాలను తిలకిస్తూ.. ఆనందంగా గడిపిన విద్యార్థిని మృత్యువు జలపాతం రూపంలో కబళించి తీరని విషాదం నింపింది. శనివారం జరిగిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన తాటిగుడ జలపాతం సమీపంలోని మూడో జలపాతాన్ని తిలకించేందుకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం హెచ్ఈసీ గ్రూపు చదువుతున్న జనం జయంతి (17) అనే గిరిజన విద్యార్థిని తోటి స్నేహితులతో కలిసి వెళ్లింది. స్నేహితులతో ఎంతో సంతోషంగా గడుపుతోంది. ఇంతలోనే ప్రమాదవశాత్తూ జలపాతంలో జారిపడి ప్రాణాలు కోల్పోయింది. సంఘటన స్థలంలోనే మృతి చెందడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. పోస్టుమార్టంకు తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థుల సంక్షేమం, సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ

ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ

సాక్షి,పాడేరు: గిరిజన విద్యార్థుల సంక్షేమంతో పాటు సంరక్షణపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ ఆదేశించారు. శనివారం స్థానిక లోచలిపుట్టులోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల(వన్)ను ఆయన సందర్శించారు. ఇటీవల ఆశ్రమ పాఠశాల విద్యార్థి పాంగి నవీన్ మృతికి కారణాలపై ఆరా తీశారు. సంఘటన జరిగిన తీరును, సిబ్బంది తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాల పరిసరాలను పరిశీలించారు. మృతిచెందిన విద్యార్థి నవీన్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పీవో విద్యార్థులతో మాట్లాడారు. వారిలో మనోధైర్యం నింపారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు, రికార్డులను పీవో పరిశీలించారు. ఉపాధ్యాయులు అత్యవసరమైతే గాని సెలవులు పెట్టకూడదని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలని సూచించారు. విద్యార్థులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, సహాయ గిరిజన సంక్షేమ అధికారి ఎల్.రజిని, హెచ్‌ఎం జీవీవీ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్న ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ



జగనన్న క్రీడా సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

పాడేరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న జగనన్న క్రీడా సంబరాల పోస్టర్లను శనివారం పాడేరులోని ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే జగనన్న క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో క్రీడాకారులు పాల్గొవాలన్నారు. ఈనెల 19న పాడేరులో నియోజకవర్గ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తామని జిల్లా క్రీడా ప్రధాన శిక్షకుడు జగన్‌మోహన్‌రావు తెలిపారు. కోచ్ అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



జగనన్న క్రీడా సంబరాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

రంపచోడవరం: ఎల్లవరంలో శనివారం జరిగిన కార్యక్రమంలో జగనన్న క్రీడా సంబరాల పోస్టర్‌ను రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి విడుదల చేశారు.పోటీల్లో క్రీడాకారులు పాల్గొవాలని కోరారు. ప్రధాన కోచ్ జగన్‌మోహనరావు, కోచ్ అప్పాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమాల్లోకి ఇతరులను అనుమతించం

ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ

పాడేరు రూరల్: పాడేరు ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గిరిజన గురుకులాల్లో ఇకపై ఇతరులకు ఎటువంటి ప్రవేశం లేదని ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఆయనకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం. జాహ్నవి నుంచి ప్రత్యేక ఉత్తర్వులు అందాయని ఆయన వివరించారు. గిరిజన సంక్షేమ విద్యాలయాల్లో గతంలో చోటుచేసుకున్న పలు పరిణామాల నేపథ్యంలో జువైనల్ జస్టిస్ కమిటీ సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. ప్రతి గిరిజన ఆశ్రమ పాఠశాల, గిరిజన గురుకులాలు, వసతి గృహాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తామన్నారు. ఇతరులకు ఎటువంటి ప్రవేశం లేదని విద్యా సంస్థ బయట ప్రత్యేకంగా నోటీసు బోర్డులో పొందుపర్చాలని ఆదేశించినట్టు చెప్పారు. లోపలికి వెళ్ళాలంటే జిల్లా ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించిన, లోపలికి ప్రవేశించిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇవి తక్షణమే అమల్లోకి వచ్చినట్టు పీవో వివరించారు.

సరదాగా.. కాసేపు చిన్నారులతో

జి.మాడుగుల: సొలభం పంచాయతీ మధురమామిడి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి శనివారం పర్యటించారు. బాలికలతో కాసేపు ముచ్చటించారు. విద్యాబోధనపై ఆరా తీశారు. ఇంగ్లిష్ పాఠాలు చదివించారు. పాటలు పాడించి సరదాగా కాసేపు గడిపారు. అదనపు భవనం మంజూరుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.



చదివిస్తున్న ఎంపీ మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోళ్లు

జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్

చింతూరు: జిల్లాలో రైతు భరోసా కేంద్రాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లు చేపట్టనున్నట్టు జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలసి ఆయన పీఏసీఎస్, వ్యవసాయ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ధాన్యం కోతలు ప్రారంభమైనందున ఆర్‌బీకేల ద్వారా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతేడాది కంటే అధిక ధాన్యం కొనుగోలు చేసేలా చూడాలని, కొనుగోళ్లు, రవాణాలో సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. కొనుగోళ్లలో సరైన నాణ్యత ప్రమాణాలు పాటించాలని, కాటా, లోడింగ్ నిమిత్తం హమాలీలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఏడాది ప్రభుత్వం సాధారణ రకం క్వింటాలుకు రూ. 2,040, గ్రేడ్ ఏ రకం క్వింటాలుకు రూ. 2,060గా ధర నిర్ణయించిందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకోవడంతో పాటు తూకాల్లో మోసపోయి నష్టానికి గురికావద్దని ఆయన సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఆర్‌బీకేల వద్ద అమ్ముకుని మంచి ఆదాయం పొందాలని ఆయన ఆదేశించారు. సివిల్ సప్లై డీఎం గణేష్, వ్యవసాయాధికారి కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.



చట్టిలో గోదాం నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్

గోదాం నిర్మాణానికి స్థల పరిశీలన

మండలంలోని చట్టిలో మార్కెటింగ్ గోదాం నిర్మాణానికి సంబంధించి కావాల్సిన స్థలాన్ని సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలసి జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. ముంపునకు గురికాని ప్రాంతంలో గోదాం నిర్మాణం చేపట్టాలని, ఆ ప్రాంతంలో వీలుకాకుంటే సచివాలయం పక్కనే ఉన్న స్థలాన్ని పరిశీలించాలని ఆయన ఆదేశించారు.

వైఎస్సార్‌సీపీలో టీడీపీ ఎంపీటీసీ చేరిక

మరో వంద మందిని ఆహ్వానించిన ఎంపీ మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

జి.మాడుగుల: మండలంలో టీడీపీకి చెందిన సొలభం ఎంపీటీసీ కూడా చిన్నారావు, మరో వంద మంది అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం వై.రచ్చపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీలోనికి చేరారు. వారికి వైఎస్సార్‌సీపీ కండువాలను ఎంపీ, ఎమ్మెల్యేలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు వారు తెలిపారన్నారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు నర్సింగరావు, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎం. గాయత్రి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎస్ రామకృష్ణ, ఎంపీటీసీలు గబ్బాడి సన్యాసిదొర. రాంబాబు, కొండబాబు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అరకు ఎంపీ మాధవి, ఎమ్మెల్యే

ప్రభుత్వ భూముల స్వాధీనానికి రంగం సిద్ధం

- చర్యలు చేపట్టిన కలెక్టర్ సుమిత్‌కుమార్
- 45 మంది ఆక్రమణదారులకు నోటీసుల జారీ
- మూడు రోజుల్లో స్వచ్ఛందంగా తొలగింపు
- లేకుంటే కూల్చి వేస్తామని రెవెన్యూ అధికారుల హెచ్చరిక

ఎటపాక: ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కలెక్టర్ సుమిత్‌కుమార్ స్పందించారు. ఆక్రమిత భూముల స్వాధీనానికి రంగం సిద్ధమైంది. దీంతో ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారికి ,తప్పుడు డాక్యుమెంట్లు మంజూరు చేసిన రెవెన్యూ అధికారుల గుండెల్లో గుబులు మొదలైంది.

భూపోరాటం నేపథ్యంలో..

ఎటపాక మండలంలో కొన్ని రోజులుగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భూపోరాటం జరుగుతోంది.ఎటపాక పంచాయతీ లక్ష్మీదేవిపేట పరిధిలోని ప్రభుత్వ భూములను, పురుషోత్తపట్టణంలోని భద్రాద్రి దేవస్థానం భూములను గిరిజనేతరులు ఆక్రమించి ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తడమే ఇందుకు కారణం. రాష్ట్ర సరిహద్దు పట్టణం భద్రాచలంకు ఆనుకుని ఎటపాక ఉండటంతో సరిహద్దు భూములపై కబ్జాదారుల కన్ను పడింది.

తప్పుడు డాక్యుమెంట్ల ఆరోపణలతో..

రాష్ట్ర విభజన తరువాత కూడా వందల ఎకరాల ప్రభుత్వ భూములకు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించారనే ఆరోపణలు వస్తున్నాయి. ఆభూముల్లో నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు కట్టడంతో ఆదివాసీలు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో గిరిజనేతరుల స్వాధీనంలో ఉన్న భూముల్లో ఆదివాసీలు పచ్చ జండాలు పాతి గుడిసెలు ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో కలెక్టర్ ఆదేశాలతో చింతూరు సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఏఎస్పీ మహేందర్‌రెడ్డి ఈనెల 17న ఆదివాసీ సంఘాల నేతలతో చర్చలు జరిపారు. గిరిజనేతరుల నుంచి ప్రభుత్వ, దేవస్థానం భూములు స్వాధీనం చేసుకుని నిర్మాణాలు కూల్చివేసేంతవరకు తమ పోరాటం ఆగదని ఆదివాసీ నేతలు స్పష్టం చేశారు ఈ పరిణామాల నేపథ్యంలో ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.



వివాదాస్పద భూముల్లో దుకాణాలు

నోటీసులు అందజేస్తున్న రెవెన్యూ అధికారులు

శుక్రవారం రాత్రి నుంచి ఎటపాక రెవెన్యూ అధికారులు 45 మందికి నోటీసులు అందజేశారు. మూడు రోజుల్లో నిర్మాణాలు తొలగించాలని లేకుంటే కూల్చివేస్తామని నోటీసులో పేర్కొన్నారు. ఇదేవిధంగా మండలంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి వారికి కూడా నోటీసులు ఇస్తామని తహసీల్దార్ వేణుగోపాల్ తెలిపారు.

మహిళా పోలీసు గైర్హాజరుపై ఎంపీడీవో విచారణ

కొయ్యూరు: ఆన్ డ్యూటీ(ఓడీ)ల పేరిట మహిళా పోలీసు నెలల తరబడి విధులకు రాలేదని ఎం.మాకవరం సర్పంచ్ కోడా చింతల్లి, చింతలపూడి ఎంపీటీసీ సభ్యురాలు రత్నం, గ్రామస్తులు కలిసి స్పందనలో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు ఎంపీడీవో మేరీరోజ్ శుక్రవారం ఎం.మాకవరంలో శుక్రవారం విచారణ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు స్థానిక మహిళా పోలీసు వైఖరిపై మాట్లాడుతూ ఆమె తరచూ విధులకు గైర్హాజరవుతున్నారని, అందరినీ కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆమెపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో మేరీరోజ్ విలేకరులతో మాట్లాడుతూ విచారణ నివేదికను కలెక్టర్, ఎస్పీలకు పంపిస్తామని చెప్పారు.

సండే క్లాసిఫైడ్స్ | సాక్షి

Education

■ Are you Failed (or) Discontinued Inter, Degree, Diploma, Engg & Pharmacy Dont Worry Join Direct Final Year Inter (All), Degree (All), Diploma (All), Engg, Pharmacy. Ph : 93983 39271 [V-5516]

■ డిగ్రీ, PG, MBA, MCA, డిగ్రీ రెగ్యులర్ చదివిన డిస్‌కంటిన్యూ లేదా ఫెయిలైన సబ్జెక్ట్స్ A.U. డిస్టెన్స్ ద్వారా ఒకే సం॥ పూర్తి చేసుకునే అవకాశం. 10th, ఇంటర్ ఓన్ సిట్టింగ్ 100% పాస్. ఫోన్: 77801 72539, 98852 21640 [V- 5292]

DISTANCE EDUCATION

■ డిగ్రీ రెగ్యులర్‌లో చదివి మధ్యలో ఆపేసిన వారు A.U. డిస్టెన్స్ ద్వారా ఒకేసారి ఏప్రిల్‌లో పూర్తి చేసుకోవచ్చు. ఈ అవకాశం ఈ ఒక్క సంవత్సరం మాత్రమే. ఫోన్: 73862 63237, 90590 86040 [V-1618]

HOME TUTIONS

■ S.S.HOme Tutions LKG - PG SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (all Bran). Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 3531]

Real Estate

■ విశాఖ పరిసర ప్రాంతాలలో మీ Flats Sale చేయ్యడం కొరకు సంప్రదించండి. Flats and Plots. ఫోన్: 94984 24928 [V-791981]

■ భీమిలి, G.P.R. లే అవుట్ (డాల్ఫిన్ ఎన్‌క్లేవ్) పంచాయితీ మరియు వుడా ప్లాట్స్ కొనబడును. ఫోన్: 92474 93949, 73865 20369, 90593 04242 [V-791859]

■ విశాఖ, VZM, SKLM, పరిసర ప్రాంతాల వారు మీ పంచాయితీ ప్లాట్లను VUDA ప్లాట్స్‌గా మార్చుకొనుటకు దరఖాస్తు చేసుకొన్నవారికి ఎటువంటి అభ్యంతరములు కల్గినచో మాకు సంప్రదించగలరు. ఫోన్: 96763 85022 [V-2322]

■ రాంపురం, పినగాడి, పెదగాడి మరియు పెందుర్తిలో Houses, Sites అమ్మబడును, కొనబడును. ఫోన్: 76759 88238, 63044 05253 [V- 5294]

■ Required 200 to 301 sq.mtrs site, direct VUDA bit for Purchase at Kurmanna palem phase 1, 2, 3, 4, 5, 6, 7 & Simhapuri colony phase. 1, 2. Cell: 88855 16379 [G-5727]

FLAT FOR SALE

■ Visalakshinagar, New 3 BHK Flats, RERA Aprvd, 1125 Sq.ft, S/F, 60' road, 100% Vastu. Ph : 89782 08535, 93467 55257, 95539 52999 [V-1558]

■ 3BHK Flats for sale, 1820 Sft, N/F, 1km from Yendada HP Petrol Bunk & 1km from Beach Road and 2 BHK Flats for Sale, 1000 Sft, North and South Facing, Opp Automotive jn., Madilapalem, 950 Sft N/F, Bike Parking. Shivaji Palem, Ready to Occupy. Ph : 99639 94059, 95020 55575 [V-9856]

■ Kurmanapalem : 2 & 3 BHK Flats East Facing - 1125Sft. + 80 Sft Car Parking, West facing - 1460 Sft. + 100 Sft. Car Parking (Lake view) Sft. @ 3600/-. Handover in 4 months. Cont : 99899 70228, 84659 33339. [V- 780419]

■ నర్సీపట్నం నుండి 6 కి.మీ. దూరంలో గల గుండుపాల గ్రామంలో 2BHK డబుల్ బెడ్ రూం పిల్లర్లతో నిర్మించబడి అమ్మకమునకు కలదు. ఫోన్: 99634 11924 [V-3558]

■ Flat for sale : Ready to Occupy 1560 East, 1530 West Facing, Bakkannapalem, Madhurawada. Cont : 89850 78853 [V-1149582]

■ Ram Nagar North Facing With Car Parking 650 Sft 6 years Old 35 Lakhs Only. Contact : 94401 75512 [V- 1142903]

■ 2 BHK 855 Sft North East Facing with Car Parking Flat For Sale Near Reliance Fresh, Captain Rama Rao Junction. Ph : 90009 73674 [V- 1610]

■ 2 B/R 1050 Sft Ready to Occupy North Facing (37 Lacs) Sivasakthi Nagar, Kommadi, Madhurawada. Cont : 98484 92948 [V- 778208]

■ Ready to occupy 930 Sft, 780 Sft 2 BHK Flats Vepagunta Surrounding. Ph: 80192 24991, 83417 90145 [V- 1351]

■ 920 Sft 2 BHK సెమీ ఫర్నిష్డ్ న్యూ ఫ్లాట్స్ రెడీ ఫర్ సేల్ సరసమైన ధరలలో లభించును. వెస్ట్ ఫేస్, Y జంక్షన్ గంగవరం పోర్ట్ రోడ్డు, పాత గాజువాక, Two lifts. ఫోన్: 80746 87749 [V- 778201]

■ Atchutapuram : 2BHK Flats East Facing - 1050Sft. + 80 Sft Car Parking, West facing - 1075 Sft. + 80 Sft. Car Parkging 31 Lakhs including Registration and GST. Cont : 99899 70228, 84659 33339. Handover in 4 months. [V- 780418]

■ గాజువాకకు 18 కి.మీ., దేశపాత్రునిపాలెంకు 4 కి.మీ.లో దూరంలో రెసిడెన్షియల్ ప్లాట్స్ అమ్మకం. 200, 150 Sq.yds., ఈస్ట్ ఫేసింగ్, గజం : 2,800/- మాత్రమే. ఫోన్: 91542 33332, 91336 22282 [V- 791057]

■ కూర్మన్నపాలెం దువ్వాడ ఫ్లై ఓవర్ (బ్రిడ్జ్) దగ్గర రామచంద్ర హోటల్ వెనుక గ్రూప్‌హౌస్ E/F 1150 sft 2 ఫ్లాట్స్ వాల్‌వుడ్, సీలింగ్ టైల్స్‌తో ఫ్లాట్ : 32ల॥ 50,000/- No : GST. ఫోన్: 96086 26627 [V- 2024]

■ 2,3 BHK Deluxe Flats for sale, Putty, Lift, Car Parking, Generator P.M.Palem, 2nd Bus Stop, VSP. Ph : 95025 99998 [V- 5291]

■ Ready to Occupy 3 BHK no GST 1750 SFT 5th floor near Gayatri engineering College Kommadhi with all amenities. 9848199093, 9849157288 [G-5610]

■ 1 BHK 600 sft 5th floor near basara College near NH5 back side of cashew shops tagarapu valasa. sft cost 3300/- 9848199093, 9849157288 [G-5611]

■ Madhurawada 1750 Sft Flats P.M.pelam, 1st Bus Stop Sankitaka College Road Contact: 9440129192 / 9615566666. [H-778841]

■ Flat for sale - 3BHK Duplex Penthouse flat fully furnished, sea facing, total area - 3000 sq.ft Near VUDA Park Beach Road Ph No.: 9542352229 / 9437189609. [HA-36306]

HOUSE FOR SALE

■ Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 98480 39898, 63029 64854 [V-780420]

■ పెందుర్తి, అక్కిరెడ్డి పాలెం 127 చ॥గ॥ 2 B/R రెడీగా ఉన్నది, కార్ పార్కింగ్ & 140 చ॥గ॥ G+1 కట్టి ఇవ్వబడును. S/F 30' రోడ్, లోన్ సౌకర్యం. ఫోన్: 99493 47651, 85229 04114 [V- 791921]

■ House for sale : (621 Sft.) Group House for Sale Seethammapeta, Visakhapatnam. Contact : 85000 35957 [V- 1142791]

■ 3BHK VUDA Deluxe House for sale. 3000 Sft. with Car parkings. Viratnagar Beside teachers Layout Sujathanagar. Ph : 98482 15235, 0891-2558326 [V- 2021]

■ Triplex House For Sale, 267 Sq. Yds at Marulinagar, Ground, 1st, 2nd & Pent House. 30' Road, W/F, E/F Entrance. Cont : 90003 68548 [V- 9824]

■ 2BHK 850 Sq.Ft in 304 Sq.Yrds, NE Corner, Shipyard Layout, P.M.Palem Last Bus Stop. Ph: 9490109503, 8008818907. [HA-05805]

■ వైజాగ్ అగనంపుడి శ్రీనివాస నగర్ 400 చ॥ గ॥లు, 10,000 sft తో నూతనంగా నిర్మించిన సూపర్ డీలక్స్ గ్రూప్ హౌస్ మొత్తం అమ్మకం. సంప్ర॥ 9182515124. [C-789330]

భూమి అమ్మకం

■ శ్యామ్‌పాలెం నుండి నర్సీపట్నం వెళ్ళే రోడ్డులో కన్నూరుపాలెం స్కూల్ దగ్గర నార్త్ ఫేసింగ్ (North Facing) కంప్లీట్ మెయిన్‌రోడ్డు ఆనుకొని 94 సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. ఫోన్: 81213 79109, 84649 22145 [V-3663]

LAND FOR SALE

■ అమ్మతాపురం & కృష్ణంపాలెం వద్ద బిట్లు కలవు. 30 అ॥రోడ్డు, 24 అ॥ రోడ్డు కలదు. విజయనగరం జిల్లాలో కాటకపల్లి వద్ద 27 సెంట్లు, 20 సెంట్లు మామిడితోట కలదు. 40 అ॥ రోడ్డు కలదు. సంప్ర : 99660 13467, 85559 49005, 96666 74224, 98031 90787 [V-791939]

■ 25 Cents land @ Thagarapuvalasa Korada Main Road Facing 8KM from Thagarapuvalasa, 4.5 KM from NH-5. Ph : 94929 31963 [V- 3413]

■ ★ అర్జెంట్ ★ అర్జెంట్ ★ భోగాపురం హైవేకు 1 కి.మీ.లో రిజిస్టర్ ఆఫీస్‌కు 0.5 కి.మీ.లో 40 అ॥ B.T. రోడ్ నార్త్ ఫేసింగ్‌లో 266 గ॥ల ఉడా బిట్ అర్జెంట్‌గా సేల్‌కు కలదు. క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 76720 16183 [V- 1373]

LONG LEASE

■ Luxurious fully Furnished Flat for Long Lease for 10 Yrs. for 7 Lakhs or Long Lease for 10 Yrs. for 10 Lakhs with Monthly 10,000/- INR Returns in Madhurawada, Nr. D-Mart. Ph : 78010 52347 [V- 5520]

స్థలం అమ్మకం

■ 12 సెంట్లు ADJ to జిందాల్ స్కూల్ కొత్తవలస, విశాఖపట్నం to అరకు రోడ్. ఫోన్: 90008 98855, 98487 11854 [V-791860]

PLOT FOR SALE

■ సాయినగర్ KVR ప్రాపర్టీస్ కొత్తవలస నుంచి 3 కి.మీ. దూరంలో 200 చ॥గ॥ N/F & 620 చ॥గ॥ E/F ఉడా లే అవుట్‌లో అమ్మబడును. ఫోన్: 63050 05955, 63030 23221 [V-791935]

■ తగరపువలస హైవే ఫేసింగ్, 200, Sqy Commercial, MVP కాలనీ, 289, 250 167 చ॥గ॥, తగరపువలస అవంతి కాలేజ్ Beside హైవే ఫేసింగ్ 380 చ॥గ॥ VUDA S/W కార్నర్. ఫోన్: 96763 24178, 92478 97294 [V-5517]

■ తగరపువలస, భోగాపురం, విజయనగరం, బొబ్బిలి ప్రాంతాలలో అన్ని సదుపాయాలతో వుడా అప్రూవల్‌తో స్పాట్ రిజిస్ట్రేషన్ & బ్యాంక్ లోన్ సదుపాయాలతో ప్లాట్స్ అమ్మకానికి కలవు. ఫోన్: 92901 63419 [V-1385]

■ GVMC పరిధి 6 లక్షలకే 111, 133, 166, 200 గజాలు మొత్తం 20 బిట్లు కలవు. స్కూల్ / ఇల్లులు, బస్సులు రోడ్డుకి ఆనుకొని స్పాట్ రిజిస్ట్రేషన్ EMI కలదు. ఫోన్: 73864 14017 [V-778212]

■ శ్రీమిత్ర, ప్రకృతి కంపెనీ లే అవుట్‌లలో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. ఫోన్: 94917 69459, 95027 15523 [V-1733]

■ 2లక్షలకే 50 వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి, 5 లక్షలకే వుడా ప్లాట్లు @ కొత్తవలస. ఫోన్: 88852 87788 [V- 791974]

■ శ్రీకాకుళం RTO ఆఫీస్ ఎదురుగా NH-16 దగ్గర్లో SUDA అప్రూవల్‌తో 20x60 కొలతలు గల ప్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర : 99089 84888 [V-1579]

■ భోగాపురం, నవరచ్చిల్లి హైవేకు సమీపంలో VMRDA & AP RERA అప్రూవ్డ్ లే అవుట్స్ నందు పూర్తి డెవలప్‌మెంట్స్‌తో ఇండ్ల స్థలాలు స్పాట్ రిజి॥తో అమ్మకం. ఫోన్: 99485 30016 [V- 2306]

■ వైజాగ్ దాకమర్రి హైవే 1 కి.మీ.లో Plot నం॥ ధరకే 5K / Sqyd రిజిస్ట్రేషన్. 9 సం॥లు పెరిగిన టేకు మొక్కలు ఉచితము. Best ఇన్వెస్ట్‌మెంట్. ఇన్‌స్టాల్‌మెంట్ & బ్యాంక్ సదుపాయం. ఫోన్: 83419 45909, 77803 35868 [V- 778205]

■ SPOT REGISTRATION VMRDA & RERA Approved Plots sale at Santhapeta, Nr. Kothavalasa with All good world Class Amminities. Ph : 99492 33989 [V- 791968]

■ గోపాలపట్నం దరి కొత్తపాలెం D.A.R.Nagar లో 2 BHK Flat (North) అమ్మకానికి కలదు. ఫోన్ : 99121 02520, 85558 81570 [V- 791923]

■ భోగాపురం ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్ట్ బీచ్ కారిడర్ రోడ్ ఆనుకొని బీచ్‌కి దగ్గరలో 1000 చ॥గ॥ రూ.60లక్షలు మాత్రమే. లిమిటెడ్ ప్లాట్స్ కలవు. ఫోన్: 92488 30062, 94404 58063 [V- 5304]

■ వేపగుంటకి 2 1/2 కి.మీ. లక్ష్మీపురంలో E/F 120 గ॥ స్థలం 4 గోపాలపట్నం దరి చంద్రనగర్‌లో N/F 50 గ॥ స్థలాలు అమ్మకం. ఫోన్: 70138 42818, 78800 49923 [V- 2024]

■ ఆనందపురం (మండలం) గొట్టిపల్లి గ్రామంలో 4 రోడ్స్ జం॥ నందు 400 చ॥గ॥ స్క్వేర్ ప్లాట్ స్వంత స్థలం (వుడా అప్రూవ్) రెడీ టు కన్‌స్ట్రక్షన్ సేల్ ఏజెంట్లు కావలెను. ఫోన్: 80081 16674 [V- 5293]

■ Bhoomath group Prashanthi Vihar 183 s/y north facing saidharani 167 s/y thalluri township 680 s/y ready to registration Ph: 88855 67211 [G-5662]

■ Plot for sale KVR estates Tagarapuvalasa 217 + 217 sq yards Price 20000/ sq yd PH 8073304449 [HA-6586]

■ 3BHK Flat for sale 12000 sft D-Mart road, Bakkannapalem One Km from Madhurawada, 4 years old, East facing perfect vastu. 9441282781 / 9566133449 [H-792505]

PROPERTY FOR SALE

■ BSNL Housing Society Premium Residential & Commercial Sites Near BLORE Intl Airport on 330 Feet Ring Road Rs: 1100/- SFT, Next to Mini Vidhana Soudha & Gitam University Open for General Public. Call: 9071534000 [QA-1739]

SITE FOR SALE

■ విశాఖ - యలమంచిలి NH-16కి దగ్గర పెనుగొల్లు ధర్మవరంలో B.T. రోడ్‌కి 2.8 Acr & నర్సీపట్నం అడ్డరోడ్ దగ్గర 100 ఫీట్ రోడ్‌కి ఆనుకొని 3.6 Acr అమ్మకం. ఫోన్: 93476 21599, 98854 92423 [V- 791930]

■ స్థలం అమ్మకమునకు కలదు : కె. కోటపాడు మండలం, గొండెపాలెం గ్రామం దగ్గర 2000 గజముల స్థలం ఫెన్సింగ్‌తో అమ్మకమునకు కలదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. సంప్ర : 81434 07685, 94939 40852 [V- 1142792]

TO - LET / RENT

■ Office or Guest house semi furnished 920 sft 2 BHK new flats with car parking is ready for occupy Y junction, Gangavaram, Port road, old Gajuwaka. Ph : 80746 87749 [V-778202]

Services

BUSINESS OFFER

■ స్టార్ట్ అప్ బిజినెస్ టైలరింగ్ మరియు చేతి పనులు ఇంట్లోనే పని చేసుకుంటూ నెల నెల ఆదాయం పొందండి. ఫోన్: 73864 14015, 72878 04086 [V- 778213]

■ అందరికీ నచ్చిన "జీరో టు హీరో" వస్తోంది ప్యాకేజీని కొన్నవారికి పద్ధతి ప్రకారం ఇచ్చే - వచ్చే ఆదాయం నచ్చకపోతే కొన్న పెట్టుబడిని తిరిగి పొందే సదుపాయం కావాలంటే మీపేరు, మీఊరు వాట్సాప్ చేయండి : 6300172408 [V- 1580]

■ We are Ready to Invest Big Projects all over India Cont: +91 86109 36362/ +91 7708215904 [HA-7031]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 443]

HEALTH CARE

■ శీఘ్ర, మరం, నపుంసక్త్వ మరియు సెక్స్ సమస్యలకు ప్రతి శుక్ర, శనివారాలలో డాక్టర్ గారు ప్రశాంతి (పెందుర్తి) హాస్పిటల్, రాజా థియేటర్ ప్రక్కన, బాదు వారి వీధి, అనకాపల్లిలో అందుబాటులో ఉంటారు. ఫోన్: 81254 01274 [V- 5510]

■ HOPE క్లినిక్ - త్రాగేవారికి తెలియకుండా మందు మాన్పించబడును. జాయింట్ పెయిన్స్, ఆస్తమా, వెయిట్ లాస్ కొరకు సంప్ర : 75690 93166 [V- 1544]

MARRIAGE SERVICE

■ అన్ని కులముల వారికి 59 రోజుల్లో మొదట / ద్వితీయ వివాహములు చూడబడును. ముందుగా ఎటువంటి ఫీజు అవసరం లేదు. షరతులు వర్తిస్తాయి. ఫోన్: 89776 36484 / 85 [V- 9845]

OLD AGE HOME

■ వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరపీ మరియు మీ ఇంటివద్దకే సేవలు. మురళీనగర్. సెల్: 96404 28395 [V- 791973]

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్: 87904 49799, 90103 92178 [V- 791976]

■ విశాఖ లైఫ్ కేర్ సీతమ్మధార డాక్టర్స్ కాలనీలో వృద్ధులకు, మంచాన వున్నవారికి ఆధునిక వసతులతో పాటు భోజన, డాక్టర్స్, నర్స్, ఆయా సదుపాయం. మీ ఇంటి వద్దకే మా సేవలు. ఫోన్: 98482 99968, 98487 99968 [V-11310]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥లో క్లీన్ చేయబడును. ఫోన్: 93931 55552, 96765 57552 [V-1604]

RHEUMATOLOGIST

■ డాక్టర్ బాలాజీ చౌదరి (హెలోతో చికిత్స) Ex.HOD నారాయణ మెడికల్ కాలేజ్, కీళ్ళు, నరం నొప్పి, వాపు, బిగుసుకు, Joint Pain Arthritis, Rheumatoid Arthritis, Ankylosing Spondylitis, Lupus (SLE), Scleroderma, Gout, Psoriatic Arthritis Vasculitis, KGH ఓపీ గేట్ ఎదురుగా, పంచవటి మెడికల్, ఫీజ్ రూ.500/-, వైజాగ్: ప్రతి సోమవారం నుండి గురువారం. ఫోన్: 94901 25675 [V- 791969]

T.V. REPAIR

■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-791938]

Wanted

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు 10th, to డిగ్రీ చదివిన ఫ్రెషర్స్ Female కంప్యూటర్ ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ ప్రాసెసింగ్ మేనేజర్స్ కావలెను. ఫోన్: 80743 87211 [V-776815]

■ న్యూ ఆఫీస్ నందు పనిచేయుటకు Good Looking Un Married Female రిసెప్షనిస్ట్ కావలెను. Age Below 23 yrs. జీతం : 20వేలు. ఫ్రెషర్స్ ఓకే అప్లై. Plz Send me Your Bio-data our Whatsapp : 91004 38350 [V-776816]

■ Join as LIC AGENT అదనపు ఆదాయం కోసం మీ అన్వేషణ అయితే Govt. LIC లో అడ్వైజర్‌గా జాయిన్ అవ్వండి. బొమ్మిడి సత్యనారాయణ. ఫోన్: 98480 17499 [V-1616]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-782396]

■ విశాఖపట్నం ఇస్కాన్ టెంపుల్ దగ్గర పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు 25 మంది కావలెను. 5'6" ఎత్తు, 10th Pass / Fail. ఉచిత నివాసం & భోజనం, జీతం: 15 వేలు, PF, ESI సౌకర్యం. ✆ 63091 17776 [B-1152160]

■ Wanted Marketing Executives (M), Salary : 10k - 20k + Incentives. Working From Madhurawada. Ph : 94925 78789, 99495 68799 [V-9857]

■ విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు రూమ్ బాయ్ (M) కావలెను. జీతం : 7000/-. ఫోన్ : 92462 34599 [V- 2030]

■ క్యూపాథ్ ల్యాబ్స్ నందు పనిచేయుటకు Biker కావలెను. Qlf : Inter + Two Wheeler with Driving Licence. Sal : 8,000/- to 10,000/- + Petrol Allowance. Ph : 92810 09677, 92810 09678 [V- 791917]

■ క్యూపాథ్ ల్యాబ్స్ వైజాగ్ నందు పనిచేయుటకు 2 or 3 సం॥లు అనుభవం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qlf : MBA or PG, Diploma in MBA or B.Sc DMLT. Sal : 12,000/- to 15,000/-. Ph : 92810 09677, 92810 09678 [V- 791982]

■ Part Time Job గృహిణులకు ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైం Job నెలకి లక్ష రూపాయలు సంపాదించుకునే అవకాశం. కేవలం Data Follow up మాత్రమే. ఫోన్: 94934 24928 [V- 791980]

■ ప్రముఖ కంపెనీ యొక్క Godownలో పనిచేయుటకు Female ఇన్‌ఛార్జ్ కావలెను. Qlf : 10+2, Age : 30 to 50yrs. Akkayyapalem. ఫోన్: 81436 64468 [V- 791978]

■ Recruitment for Direct Marketing Executives in LIC Housing Finance Ltd Min 21 yrs & Bachelor Degree 1-2 yrs. Exp in Housing Sector. 15-20k + inc. Ph : 80089 99232, 63035 74446 [V-776817]

■ అందరికీ నచ్చిన "జీరో టు హీరో" వస్తోంది ప్యాకేజీని కొన్నవారికి పద్ధతి ప్రకారం ఇచ్చే - వచ్చే ఆదాయం నచ్చకపోతే కొన్న పెట్టుబడిని తిరిగి పొందే సదుపాయం కావాలంటే మీపేరు, మీఊరు వాట్సాప్ చేయండి : 6300172408 [V- 1596]

■ Wanted P/F Teachers / Faculties to Teach I-X (CBSE/ICSE/SSC) Inter (IIT / NEET), CA/CPT/CMA, B.Tech. (All Branches) Drawing, Painting. Ph : 92475 18007 [V-1597]

■ SBI లైఫ్‌లో అడ్వైజర్స్ / సేల్స్ మేనేజర్స్ M/F కావలెను. ఎక్స్‌ట్రా ఇన్‌కమ్ కొరకు. Rtd. Govt., Pvt. ఎంప్లాయిస్, బిజినెస్ పర్సన్స్, H.వైవ్స్. 5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ ఫ్రీ. 90522 16662 [V-1608]

■ మెకానికల్, CNC, ఫిట్టర్, ఎలక్ట్రికల్, మెయింటెనెన్స్ జాబ్స్. ఐటిఐ, డిప్లమా, అనుభవం బట్టి జీతం 20 వేలు వరకు బయోడేటా వాట్సాప్ చేయ్యండి. RSR Vizag. ఫోన్: 77029 59468 [V-557]

■ ప్రముఖ కాంట్రాక్టింగ్ కంపెనీ కొరకు వెల్డర్స్, ఫిట్టర్స్, వర్క్ ప్రెవైజర్స్, ఫాబ్రికేటర్స్, ఆఫీస్ అసిస్టెంట్, ఆఫీస్ & Site ఇంచార్జ్, ఎలక్ట్రీషన్స్ కావలెను. షిప్ రిపేర్స్ నందు అనుభవం కలిగి ఉండవలెను. ఫ్రెషర్స్ కూడా అప్లై చేయవచ్చును. ఫోన్: 62811 05707 [V-776813]

■ మా బొటిక్ నందు పనిచేయుటకు జెంట్స్ కటింగ్ మాస్టర్ & టైలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. అగనంపూడి. ఫోన్: 98495 95746 [V-780461]

■ ఏటువంటి విద్యార్హత, ఏ పనియందు అనుభవం లేని వారికి ప్రముఖ సంస్థ నందు మార్కెటింగ్‌లో మెలకువలు నేర్పించి నెలకు రూ.20,000/- సంపాదించేందుకు. ఫోన్: 93969 72239, 94932 44471 [V-1728]

■ Wanted Business Executives, Tele Callers, Front Office exec Retired Employees with or with out exp Full / Part Time, Salary Plus incentives. Visalkakshi Nagar Main Road. Ph : 94942 82869 [V-9838]

■ స్కూల్ నందు పనిచేయుటకు ఆయా కావలెను. ఆడమనిషి వయస్సు 45 సం॥ లోపు ఉండవలెను. N.T.స్కూల్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16. ఫోన్: 93987 09459 [V-3673]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd., VRS., టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర : 77023 85900 [V- 2022]

■ Wanted Young and Dynamic Male Candidate for Sales Job Full Time or Part Time. WhatsApp Resume to : 99128 11990 [V- 9829]

■ Vennela Security Agenciesలో వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఆనందపురం, పరవాడ, గాజువాక, 12గం॥ డ్యూటీ. Qlf: 10th Pass/Fail/ Age. 45 Yrs, PF. ✆ 72076 69925, 63032 56003. [V-325]

■ ప్రముఖ బ్యాంక్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. (జనరల్ షిఫ్ట్), Salary +ఇన్సెంటివ్స్ 26 Working Days, ప్రదేశం : మధురవాడ (వైజాగ్). ✆ 89857 49622 [B-632]

■ Physician MBBS డాక్టర్స్ కావలెను జీ: 55K, సంప్ర॥ శ్రీ సత్యసాయి జనరల్ హాస్పిటల్, Ch.పోతేపల్లి, ద్వారకా తిరుమల మండలం, ఏలూరు జిల్లా. ✆ 9491225577 UK వాట్సాప్: 0044-787238-3637. [B-1166949]

■ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి +భోజనం. జీ: 18K. ఏజెంట్ కమీషన్ 3K. Ph: 7569955551, 9848571888 [H-784933]

■ Online Work from Home opportunity looking for 5 young & dynamic people. Free Training provided ✆ 90631 31132 [B-1703]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్‌బాయ్స్, నర్సులు, వంటవారు RMP Dr. Q: 5th-డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూ ఫ్రీ. Hyd. Ph: 7993583999 [HA-683]

■ ఆరెంజ్ ఫైనాన్స్‌లో కలెక్షన్ & రికవరీ చేయుటకు అన్ని జిల్లాలు, మండలాల వారిగా ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం 10K - 13K + ESI + PF + INC, ఇంటర్ పాస్ + బైక్ + స్మార్ట్ ఫోన్ ఆసక్తి ఉన్నవారు సంప్ర॥ 9391552045 [HA-27758]

■ రమణ మహర్షి హోమ్‌కేర్ నాగోల్ బండ్లగూడ, Hyd ఆఫీస్‌కై డ్రైవింగ్ తెలిసిన సూపర్‌వైజర్ కావలెను. జీతం: 10-20K, అర్హత: 10th, వయస్సు: 20-30 సం.లు. Ph: 9494379482, 7287907784 [HA-9028]

■ ప్రముఖ బ్యాంకులు & Govt ఆఫీసుల లో కాంట్రాక్టు పద్ధతిలో వర్క్ చేయడానికి ఫిమేల్ స్టాఫ్ అ॥కా.ను. forward డీటెయిల్స్ వాట్సాప్. 6281159171 [HA-27785]

■ Marketing Execuetive for promoting our building material products in Vizag Attractive salary + incentive Bhuvaneswari Paints and hardware Ph: 8639799984 [HA-28088]

■ Accounting Executive for a Reputed Organization at Atchutapuram. Min 2 years experience in Tally & Accounting required. ✆ 97016 67103 wsil.hrm@gmail.com [B-1384]

■ Computer Hardware & Net Working Engineer for a Reputed Organization at Atchutapuram. Freshers can also apply. ✆ 97016 67103 wsil.hrm@gmail.com [B-1385]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీ లించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్

లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:

అనకాపల్లి	: 9010546644
యలమంచిలి	: 9951602901
చోడవరం	: 9010210265
నర్సీపట్నం	: 9010234557
పాడేరు	: 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా

నాలుగు లైన్లు రూ.475/-

అదనపు లైను రూ.100/-

+ 5% జి.ఎస్.టి. అదనం